# గ్రూప్ ఇన్స్యూరెన్స్ పథకం

గతంలో అమలులోవున్న 'కుటుంబ సంక్షేమ పథకం' స్థానంలో జిఓ.ఎంఎస్.నం. 293 ఆర్థిక, తేది. 08.10.1984 ద్వారా "ఆం.ప్ర. ఎంప్లాయీస్ గ్రూప్ ఇన్స్యూరెన్స్ స్కీము 1984" 01.11.1984 నుండి ప్రవేశ పెట్టబడింది.

**నిబంధనలు :** 01.11.1984 నాటికి సర్వీసులో గల ప్రభుత్వ, పంచాయితీరాజ్, మున్సిపల్ ఉద్యోగులు మరియు 10 సం॥లు నిండి ప్రభుత్వోద్యోగులుగా మారిన వర్క్ చార్జిడ్ ఉద్యోగులు ఈ పథకంలో సభ్యులు. 01.11.1984 తర్వాత సర్వీసులో చేరినవారు తదుపరి నవంబరు నుండి మాత్రమే సభ్యులగుదురు. అయితే అట్టివారు ఇన్స్యూరెన్స్ కవర్ చేయడానికి వారు ఏ గ్రూపుకు చెందుతారో దానిని బట్టి ప్రతి రూ. 10/–ల యూనిట్‌కు రు. 3లను, ప్రతి రూ. 15ల యూనిట్‌కు రూ. 4.50లను తదుపరి నవంబరు వరకు చెల్లించాలి. ఉద్యోగి ఫారం 6 లేక 7లో యిచ్చిన నామినేషన్ సర్వీసు రిజిష్టరులో అంటించి, నమోదు చేయాలి.

ఎయిడెడ్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి జిఓ.ఎంఎస్.నం. 315 విద్యాశాఖ, తేదీ. 22.07.1986 ద్వారా ఇటువంటి స్కీమే 01.07.1986 నుండి వర్తింప చేయబడింది. అయితే ఎయిడెడ్ పాఠశాలలకు ఎల్ఐసి వారే నేరుగా ప్రీమియంలు వసూలు చేసి, చనిపోయిన వారికి డబ్బు చెల్లిస్తారు. ఎయిడెడేతర ఉపాధ్యాయులకు ఎల్ఐసితో నేరుగా సంబంధం లేదు.

**సభ్యత్వ రుసుం :** ఉద్యోగులు వారి వారి వేతన స్కేలు యొక్క గరిష్ఠ పరిమితిని బట్టి ఈ క్రింది పట్టికలో చూపిన విధముగా ఎబిసిడి అను నాల్గు గ్రూపులుగా విభజించబడుదురు. 01.11.1994 నుండి యూనిట్ సభ్యత్వ రుసుం జిఓ. ఎంఎస్.నం. 367 ఆర్థిక, తేది. 15.11.1994 ద్వారా రూ. 15/–లుగా పెంచబడినది. 2010 పీఆర్‌సీలో జిఓ.ఎంఎస్.నం. 225, తేది. 22.06.2010 ప్రకారం సభ్యత్వ రుసుం ఈ క్రింది విధంగా చెల్లించవలయును.

| గ్రూపు | సభ్యత్వ యూనిట్స్ | స్కేలు గరిష్ఠ పరిమితి | | సభ్యత్వ రుసుం | స్కేలు గరిష్ఠ పరిమితి | | | 2010 స్కేళ్ళు | సభ్యత్వ రుసుం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1982 స్కేళ్ళు | 1986 స్కేళ్ళు | | 1993 స్కేళ్ళలో | 1999 స్కేళ్ళలో | 2005 స్కేళ్ళు | | |
| ఎ | 8 | 1700 ఆపైన | 3500 ఆపైన | 80 | 7580 ఆపైన | 14425 ఆపైన | 24200 ఆపైన | 18030-55660 | 120 |
| బి | 4 | 1200 - 1699 | 2440 - 3499 | 40 | 5040 - 7579 | 9600 - 14424 | 15500 - 24200 | 11860-42590 | 60 |
| సి | 2 | 800 - 1199 | 1626 - 2439 | 20 | 3420 - 5039 | 6550 - 9599 | 10845 - 15500 | 8440-33200 | 30 |
| డి | 1 | 800 లోపు | 1625 లోపు | 10 | 3420 లోపు | 6550 లోపు | 10845 లోపు | 6700-23650 | 15 |

**గమనిక :** సభ్యత్వ రుసుముకు 1993,1999,2005 స్కేళ్ళలో స్కేళ్ళు గరిష్ఠ పరిమితిని, 2010 పీఆర్‌సీలో వేతన స్కేలును ప్రాతిపదికగా తీసుకున్నారు.

**సభ్యత్వ గ్రూపు మార్పు :** ఒక ఉద్యోగి సం॥ మధ్యలో పొందిన రెగ్యులర్ ప్రమోషన్ లేక నియామకం వలన అతని వేతన స్కేలు గరిష్ఠ పరిమితి మారినను తదుపరి నవంబరు నుండి మాత్రమే అతని సభ్యత్వం గ్రూపు మారుతుంది. ఎయిడెడ్ వారి విషయంలో జూలై నుండి మాత్రమే మారుతుంది. ప్రమోషన్ వెనుకటి తేదీ నుంచి అమలులోనికి వచ్చినప్పటికి సభ్యత్వ గ్రూపు వెనుకటి తేదీ నుండి మారదు.

**ఇన్స్యూరెన్స్ లేక సేవింగ్స్ ఖాతాలకు జమ :** ఉద్యోగి చెల్లించే ప్రతి యూనిట్ (రు.10/–) నుండి రు. 3.125 ఇన్స్యూరెన్స్ ఖాతాకు, రు. 6.875 సెవింగ్స్ ఖాతాకు మారుతుంది. అట్లే ప్రతి రు. 15/–ల యూనిట్ నుండి రు. 4.50లు ఇన్స్యూరెన్స్ ఖాతాకు, రు. 10.50/–లు సేవింగ్స్ ఖాతాకు జమచేస్తారు.

**ఇన్స్యూరెన్సు & సేవింగ్స్ మొత్తముల చెల్లింపు :** ఉద్యోగి సర్వీసులో వుండి మరణిస్తే అతని సభ్యత్వ గ్రూపును బట్టి ఎంత రుసుం చెల్లిస్తున్నారో అన్ని వేల రూపాయలు చొప్పున ఇన్స్యూరెన్స్ మొత్తంతోపాటు సేవింగ్స్ మొత్తం కూడా 10 శాతం వడ్డీతో సహా చెల్లిస్తారు. ఉద్యోగి రిటైరు అయినా లేక రాజీనామా చేసినా సేవింగ్స్ మొత్తాన్ని మాత్రమే 10 శాతం వడ్డీతో కలిపి చెల్లిస్తారు. 01.11.1994 నుండి వడ్డీ 12% నకు పెంచబడినది. వడ్డీ 01.04.2000 నుండి 11%కు 01.04.2001 నుండి 9.5%కు 01.04.2002 నుండి 9%కు 01.11.2004 నుండి 8%, 01.12.2011 నుండి 8.6%గా నిర్ణయించబడింది. ఉద్యోగి 7 సం॥లపాటు కన్పించకుండా పోయిన సందర్భంలో ఆ కాలమునకు ఇన్స్యూరెన్స్ కవరు ప్రీమియంలను వడ్డీతో సహా మినహాయించి ఇన్స్యూరెన్స్ మొత్తము + సేవింగ్స్ మొత్తము చెల్లించబడును.

# ప్రభుత్వ జీవిత బీమా పథకము(GLIS)

ప్రభుత్వోద్యోగులకు 01.11.1956 నుండి అమలులోనున్న ఈ పథకము జిఓ 212 ఆర్థిక, తేది. 17.12.1997 ద్వారా 01.01.1998 నుండి పంచాయితీరాజ్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, 2010 పీఆర్‌సీ ప్రకారం జిఓ 231, తేది. 28.06.2010 ప్రకారం ప్రీమియం మొత్తాలు మార్పు చేయబడినవి. ఇవి 01.06.2010 నుండి అమలులోకి వస్తాయి. ప్రభుత్వ మెమో నం. 177/25/ఎ2/అడ్మిషన్11/06, తేది. 07.02.2006 ప్రకారం పాలసీకు చెల్లించు మొత్తం 01.04.2006 నుండి సవరించబడింది.

**నిబంధనలు :** 1) 20 సం॥లు, 53 సం॥ల మధ్య వయసు గలవారందరూ ఈ పథకములో సభ్యులు కావాలి. 2) సర్వీస్‌లో చేరిన మొదటి నెల నుండే ప్రీమియం మినహాయించాలి. (జిఓ నం.199 ఆర్థిక; తేది.30.07.2013) 3) ప్రీమియం చెల్లించిన నెలలోనే దరఖాస్తును కూడ పంపాలి. లేనిచో రిస్క్ కవరు కాదు. 4) దరఖాస్తు ఫారంలో ఔను లేక కాదు అని స్పష్టంగా వ్రాయాలి. 5) 53 సం॥లలోపు ప్రీమియం మినహాయించినప్పటికీ, 53 సం॥లు దాటిన తర్వాత దరఖాస్తు పంపినచో అంగీకరించబడదు.

**2010 ప్రకారం సవరించిన స్లాబు రేట్లు (జిఓ 231 ఆర్థిక తేది. 28.06.2010)**

| మూలవేతనం | ప్రీమియం |
|---|---|
| 6700-8440 | 250/- |
| 8441 - 10900 | 350/- |
| 10901 - 14860 | 450/- |
| 14861 - 18030 | 600/- |
| 18031 - 25600 | 750/- |
| 25,601 పైన | 1,000/- |

**ప్రీమియం :** నెలసరి మూలవేతనమును బట్టి ప్రీమియం చెల్లించాలి. పెరిగిన వేతనమును బట్టి ప్రీమియంను కూడా పెంచాలి. మూలవేతనములో 20%నకు మించకుండా ప్రీమియమును ముందుగానే పెంచుకొనవచ్చును. ఆదాయం పన్ను లెక్కింపులో ప్రీమియం మొత్తంపై పన్ను రిబేటు ఇవ్వబడుతుంది. సర్వీసులో ఉండగా శాశ్వత అంగవైకల్యం పొందితే రూ. 30/-ల వరకు ప్రీమియంలో మినహాయింపు వర్తిస్తుంది.

**బోనస్ :** సాధారణ ఎల్ఐసికంటే ఈ పథకంలో చెల్లించే బోనస్ ఎక్కువ. 1993-1996 కాలమునకు ప్రతి వెయ్యి రూ॥లకు రూ. 105/-లు బోనస్ మరియు రు. 5/- టెర్మినల్ బోనస్ చెల్లించబడినది. 01.04.2002 నుంచి బోనస్ 110/-లు.

**అప్పు :** ఈ పాలసీలో నిల్వవున్న మొత్తం **(Paid Up Value + Bonus)** లో 90% అప్పుగా ఇస్తారు.

**నామినేషన్ :** ఇతర పథకాలలో నామినేషన్ భార్యా పిల్లలకే ఇవ్వాలి. ఈ పథకములో కొంత శాతమును తల్లిదండ్రులకు, అక్కచెల్లెండ్రకు, అన్నదమ్ములకు కూడా కేటాయించవచ్చును.

**ఉద్యోగం మానుకుంటే :** సూపరాన్యుయేషన్‌పై రిటైరైనా, వాలంటరీగా లేక మెడికల్ ఇనవాలిడేషన్‌పై రిటైరైనా ఉద్యోగి కట్టిన డబ్బు + సర్వీసును బట్టి సరెండరు మొత్తము చెల్లిస్తారు.

**ఉద్యోగి కన్పించకుండాపోతే :** ఒక సం॥పాలు కన్పించకుండాపోతే అతని కుటుంబానికి పాలసీ మొత్తం + బోనస్ చెల్లిస్తారు.

**ఉపయోగించుకోవాల్సిన ఫారాలు :** నూతన మరియు అదనపు బీమా ప్రతిపాదనకు ఫారం-1, తుది చెల్లింపు ఫారం-12, ఋణదరఖాస్తు ఫారం-29, నామినేషన్ మార్పు ఫారం-3, మరణ క్లెయిమ్ ఫారం -18.

**గమనిక :** నిర్ధారిత స్లాబ్ రేట్ల ప్రకారమే చందా మినహాయించినచో అదనపు బీమా ప్రతిపాదనలు సమర్పించనవసరం లేదు. డిడిఓలు ఉద్యోగికి సంబంధించిన పేరు, హోదా, తండ్రి పేరు, పుట్టిన తేది, పాలసీ నెంబరు, మూల వేతనం, పెంచిన ప్రీమియం, నెల, సంవత్సరం తదితర వివరాలను పంపితే సరిపోతుంది. (జిఓ నం.124 ఆర్థిక, తేది.24.05.2013). నూతన మరియు నిర్ధారిత స్లాబ్ రేటుకన్న ఎక్కువ ప్రీమియం చెల్లిస్తూ వుంటే ప్రతిపాదనలు తప్పక పంపాలి.

**పాలసీ మొత్తం నిర్ణయించు పట్టిక**

| వయస్సు | 1 రూ॥కు | రూ॥50కు | రూ॥100కు | రూ॥150కు | రూ॥200కు | వయస్సు | 1 రూ॥కు | రూ॥50కు | రూ॥100కు | రూ॥150కు | రూ॥200కు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 21 | 453.6 | 22680 | 45360 | 68440 | 91520 | 38 | 209.9 | 10495 | 20990 | 31485 | 41980 |
| 22 | 437.2 | 21860 | 43720 | 65580 | 87440 | 39 | 197.9 | 9895 | 19790 | 29685 | 39580 |
| 23 | 421.1 | 21055 | 42110 | 63165 | 84220 | 40 | 186.3 | 9315 | 18630 | 27945 | 37260 |
| 24 | 405.2 | 20260 | 40520 | 60780 | 81040 | 41 | 174.8 | 8740 | 17480 | 26220 | 34960 |
| 25 | 389.5 | 19425 | 38950 | 58375 | 77900 | 42 | 163.6 | 8180 | 16360 | 24540 | 32720 |
| 26 | 374.1 | 18705 | 37410 | 56115 | 74820 | 43 | 152.6 | 7630 | 15260 | 22890 | 30520 |
| 27 | 359 | 17950 | 35900 | 53850 | 71800 | 44 | 141.8 | 7090 | 14180 | 21270 | 28360 |
| 28 | 344.1 | 17205 | 34410 | 51615 | 68820 | 45 | 131.1 | 6555 | 13110 | 19665 | 26220 |
| 29 | 329.5 | 16425 | 32950 | 49375 | 65900 | 46 | 120.6 | 6030 | 12060 | 18090 | 24120 |
| 30 | 315.1 | 15705 | 31510 | 47215 | 63020 | 47 | 110.3 | 5515 | 11030 | 16545 | 22060 |
| 31 | 301 | 15050 | 30100 | 45150 | 60200 | 48 | 100 | 5000 | 10000 | 15000 | 20000 |
| 32 | 287.2 | 14360 | 28720 | 43080 | 57440 | 49 | 90.2 | 4510 | 9020 | | 18040 |
| 33 | 273.6 | 13680 | 27360 | 41040 | 54720 | 50 | 80.6 | 4030 | 8060 | 12090 | 16120 |
| 34 | 260.3 | 13015 | 26030 | 39045 | 52060 | 51 | 71.4 | 3570 | 7140 | 10710 | 14280 |
| 35 | 247.3 | 12365 | 24730 | 37095 | 49460 | 52 | 62.5 | 3125 | 6250 | 9375 | 12250 |
| 36 | 234.5 | 11725 | 23450 | 35175 | 46900 | 53 | 54.1 | 2705 | 5410 | 8115 | 10820 |
| 37 | 222.1 | 11105 | 22210 | 33315 | 44420 | | | | | | |